
బోడుప్పల్‌లో.. ఓటు వినియోగించుకున్న వజ్రేష్‌యాదవ్


రామంతాపూర్‌లో కుటుంబ సమేతంగా ఓటు వినియోగించుకుంటున్న ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్


ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి


చెంగిచర్లలో ఓటు హక్కును వినియోగించుకున్న సుశాంత్‌గౌడ్


కృష్ణానగర్ కాలనీలో విద్యార్థుల రాజకీయ పార్టీ మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి నర్రా సుఖేందర్‌రెడ్డి దంపతులు



ఉప్పల్ డివిజన్‌లో కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి దంపతులు


చిలుకానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ దంపతులు


ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో కందికంటి అశోక్ కుమార్ గౌడ్ దంపతులు

స్టార్టింగ్ డీలా.. తర్వాత జోష్

ఉప్పల్‌లో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతం

ఉప్పల్: ఎప్పుడూ ఓటింగ్‌లో హుషారుగా ఉండే ఉప్పల్ ఓటర్లు ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో బద్ధకించినట్లు కనిపించింది. ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా మొదటి 2 గంటల్లో కేవలం 5.8 శాతం మాత్రమే పోలింగ్ నమోదవడం ఇందుకు నిదర్శనం. ఉదయం 9 నుంచి 11 వరకు 14.51 శాతం ఓటింగ్ నమోదు కాగా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 26.25 శాతం, 1 గంట నుంచి 3 వరకు 39.28 శాతం, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 45 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. మొత్తానికి దాదాపు 50 శాతానికి పైగా పోలింగ్ నమోదు కావొచ్చని అధికారులు అంచనాకు వచ్చారు. ఆంధ్ర, తెలంగాణలో ఒక్కరోజే పోలింగ్ ఉండటంతో ఓటు వేసేందుకు సొంత రాష్ట్రాలు, స్వగ్రామాలకు వెళ్లడంతో ఓటింగ్ శాతంపై తీవ్ర ప్రభావం పడుతుందని అనుకున్నారు. అలా కాకుండా తెలంగాణ ఓటర్లు కాస్తంత లేట్ అయినా సరే రికార్డు స్థాయిలో ఓటింగ్‌లో పాల్గొని సత్తా చాటారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలో 51.54 శాతం ఓట్లు పోలయ్యాయి. ప్రారంభంలో కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించినా వెంటనే అధికారులు చక్కదిద్దడంతో సజావుగా సాగాయి.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కరువు

ఉప్పల్ నియోజకవర్గంలో 407 పోలింగ్ కేంద్రాలున్నాయి. అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పిన అధికారులు చేసిన దానికి పొంతన లేకుండా పోయింది. మోడల్ కేంద్రాల్లో సైతం ఏర్పాట్లు అంతంత మాత్రంగానే ఉండటంతో ఓటర్లు సిబ్బంది ఇబ్బంది పడాల్సి వచ్చిందని వారు తెలిపారు. కొన్ని కేంద్రాల్లో ఓటరు గంటల తరబడి క్యూలో నిల్చొని ఓటువేయగా మరి కొన్ని కేంద్రాలు ఓటర్లు లేక వెలవెలబోయి కనిపించాయి. కొన్ని చోట్ల ర్యాంప్‌లు వేయలేదు. మరి కొన్ని కేంద్రాల్లో వీల్‌చైర్ల అందుబాటులో లేకపోవడంతో వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. కొన్ని కేంద్రాల్లో ఒక్కటే వీల్ చైర్ ఉండటంతో అదీ కాస్తా మరో చోటికి పంపడంతో చిలుకానగర్ విజ్ఞాన్ గ్రామర్ స్కూల్ వద్ద వృద్ధ ఓటర్లు ఇబ్బందులు పడ్డారు.

ఉత్సాహంగా వృద్ధులు, మహిళలు, యువ ఓటర్లు

ఈసారి ఎన్నికల్లో యువ ఓటర్లు, వృద్ధులు, మహిళలు ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గంటల తలబడి వరుసలో నిలబడి ఓట్లు వేయడం గమనార్హం.

ఓటు వినియోగించుకున్న వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ బోడుప్పల్‌లో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వినియోగించుకున్నారు. బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు పులకండ్ల హేమలతా జంగారెడ్డి, గుర్రాల రమా వెంకటేశ్ యాదవ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, తోటకూర అజయ్ యాదవ్, దానగల్ల అనిత యాదగిరి, కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్ దంపతులు ఓటును వినియోగించుకున్నారు.

ఓటు వినియోగించుకున్న మేయర్..

బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్ రెడ్డి, బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు స్థానికంగా తమ ఓటు వినియోగించుకున్నారు.

మందకొడిగానే ప్రారంభమైన ఓటింగ్

చెంగిచర్లలో యూత్ నేతలు

బోడుప్పల్: చెంగిచర్లకు చెందిన పలువురు యూత్ నేతలు సోమవారం ఓటును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు కొత్త సుశాంత్‌గౌడ్, టీపీసీసీ గాంధీ భవన్ మీడియా కో ఆర్డినేటర్ గణేష్ నాయక్, యూత్ నాయకులు కొత్త ప్రవీణ్‌గౌడ్, ఓం సాయిగౌడ్, అభినవ గౌడ్, ప్రశాంత్‌గౌడ్, నిశాంత్‌గౌడ్, జహంగీర్, కొత్త మల్లేష్‌గౌడ్, నరేష్, రమేష్, జగదీశ్, కార్తీక్, బన్నీ, రిషి, కట్ట జంగయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ ప్రగతి స్కూల్‌లో మాజీ మేయర్

కుషాయిగూడ: కుషాయిగూడ ప్రగతి స్కూల్‌లో మాజీ మేయర్ బొంతు రాంమోహన్, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్, హెచ్‌బీకాలనీ, కృష్ణానగర్ పోలింగ్ బూత్‌లో విద్యార్థుల రాజకీయ పార్టీ మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి నర్రా సుఖేందర్‌రెడ్డి దంపతులు ఓటును వినియోగించుకున్నారు.

ఓటేసిన కార్పొరేటర్లు, నేతలు

ఉప్పల్: ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి దంపతులు సోమవారం ఉదయం ఉప్పల్ భరత్‌నగర్‌లోని ఆంధ్ర యువతి మండలి కేంద్రంలో ఓటును వినియోగించుకున్నారు. చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు ఓటును వినియోగించుకున్నారు. ఉప్పల్ సీనియర్ నేత కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ఓటును ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో వినియోగించుకున్నారు.

కుటుంబ సమేతంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్

రామంతాపూర్: బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ రామంతాపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఉన్న పోలింగ్ బూత్‌లో తన సతీమణి శారదతో పాటు కూతుళ్లతో కలిసి ఓటు వేశారు. కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్‌లో ఓటు వేశారు.

బీజేపీ, కాంగ్రెస్ నేతల స్వల్ప ఘర్షణ

మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ 39, నాచారం 45 బూత్‌లలో ఓటర్ల ప్రశాంతంగా ఓటును వినియోగించుకున్నారు. నాచారం భవానీనగర్‌లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య స్వల్ప వివాదం చోటు చేసుకుంది. బూత్ వద్ద బీజేపీ నేతలు కండువాలతో ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించడంతో స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసులు ఇరు పార్టీల నేతలను అక్కడి నుంచి పంపించి వేయడంతో గొడవ సద్దుమనిగింది. మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ ఎంబీసీ చైర్మన్ సంగిశెట్టి రవీందర్ సాగర్ దంపతులు ఓటు వేశారు.

ఉప్పల్‌లో ఓటింగ్ 45 శాతం నమోదు..

అసెంబ్లీ ఎన్నికతో పోలిస్తే.. తగ్గిన పోలింగ్ శాతం

మల్కాజిగిరి: మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మల్కాజిగిరి అసెంబ్లీ స్థానంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మల్కాజిగిరి నియోజకవర్గంలో 418 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. ఉదయం పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్ల రద్దీ ఉన్నప్పటికీ తర్వాత మందకొడిగా సాగింది. అసెంబ్లీ ఎన్నికల సమయానికి 4,89,299 ఓటర్లకు గాను 2,65,616 మంది ఓటు వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 54.3గా నమోదైంది. పార్లమెంట్ ఎన్నికల సమయానికి ఓటర్లు పెరిగినప్పటికీ ఓటింగ్ శాతం తక్కువగా నమోదైంది. **పోలింగ్ సరళి..** ఉదయం 9 గంటలకు 4.57, 11 గంటలకు 13.88, 1 గంటలకు 21.7, 3 గంటలకు 33.68, 5 గంటలకు 42.37 ముగింపు.

బోడుప్పల్‌లో 54.72 శాతం పోలింగ్

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 54.72 శాతం ఓట్లు పోలైనట్లు కమిషనర్ రామలింగం వెల్లడించారు. బోడుప్పల్‌లో మొత్తం 72 పోలింగ్ బూత్‌లుండగా 97,293 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 49,865 మంది, మహిళలు 47,425, ఇతరులు ముగ్గురు. కాగా సోమవారం జరిగిన ఎన్నికల్లో 53,242 మంది ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నట్లు ఆయన వెల్లడించారు. వారిలో పురుషులు 27,818 మంది, మహిళలు 25,424 మంది ఉన్నారు. కాగా మొత్తం 54.72 శాతం పోలింగ్ అయినట్లు కమిషనర్ వెల్లడించారు.

పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో 51శాతం పోలింగ్

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 51శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు.



ఓటింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

రామంతాపూర్: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం జరిగిన మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ సర్వేను రామంతాపూర్‌లోని పలు పోలింగ్ బూత్‌ల సమీపంలో ఏర్పాటు చేసిన పార్టీ శిబిరాలను సందర్శించి కార్యకర్తలు, నేతలను అడిగి ఓటింగ్ సరళిని పరిశీలించారు.


సతీసమేతంగా కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్


అల్వాల్‌లో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్


నాచారంలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్


హెచ్‌బీకాలనీ, తిరుమలనగర్‌లో కార్పొరేటర్ ప్రభుదాస్


హబ్సిగూడ జ్ఞాన భారతి స్కూల్ ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ స్వప్నరెడ్డి


ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్


నేరేడ్‌మెట్‌లో సామాజికవేత్త, సైకాలజిస్ట్ యమునా పాఠక్


ఓటు వేసిన భారత క్రికెట్ జట్టు ఫీల్డింగ్ కోచ్ దిలీప్


మల్లాపూర్‌లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి


అల్వాల్‌లోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు


నేరేడ్‌మెట్ డివిజన్‌లోని డిఫెన్స్ కాలనీలో ఓటు వేసిన కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి దంపతులు



ఓటు వినియోగించుకున్న గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ దంపతులు


తొలిసారి ఓటు వేసిన అన్నా చెల్లెలు




అల్వాల్ ఆర్టీసీ కాలనీలో ఓటు వినియోగించుకున్న శతాధిక వృద్ధ దంపతులు(100 సంవత్సరాలు)


ఓటు వేసిన బీజేపీ ఎంబీసీ చైర్మన్ రవీందర్ సాగర్ దంపతులు


మల్కాజిగిరి మిర్జాల్‌గూడలో ఓటు వేసిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎజ్కియేల్ దంపతులు


ఉత్తంనగర్‌లో ఓటు వేసిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్


గౌతంనగర్‌లో ఓటర్ సరళిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత


గౌతంనగర్‌లో ఓటర్ సరళిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు


నేషనల్ హైస్కూల్‌లో ఓటు వేసిన కాంగ్రెస్ నేతలు


లోతుకుంట ప్రభుత్వ పాఠశాలలో వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్‌కిషోర్ దంపతులు


ఉప్పల్ భరత్‌నగర్ ఆంధ్ర యువతి మండలి కేంద్రం వద్ద...


కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి దంపతులు


సింగిరెడ్డి శిరీషారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి


ఓటును వినియోగించుకున్న కార్పొరేటర్ శ్రీవాణి కుటుంబ సభ్యులు


అల్వాల్ ఐవీలో ఓటును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దంపతులు


మల్కాజిగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న పట్నం సునీతారెడ్డి


కుటుంబ సమేతంగా ఓటు వేసిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్

విజయలక్ష్మి కుటుంబాన్ని ఆదుకుంటాం



ఉప్పల్: ఓటు వేసేందుకు వచ్చి మృతి చెందిన విజయలక్ష్మీ కుంటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్‌లో భాగంగా సోమవారం ఓటు వేయడానికి వచ్చిన విజయలక్ష్మీ ఓటు వేసిన తర్వాత గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని ఆయన అన్నారు. ఆమె మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.